సాక్షి 24|7
తూర్పుగోదావరి
ఆదివారం 15-4-2018
సాక్షి Sun, 15 April 2018
epaper.sakshi.com//c/27889432

# స్ఫూర్తి ప్రదాత అంబేడ్కర్

## జేఎన్‌టీయూకే ఇన్‌చార్జి వీసీ రామకృష్ణారావు



అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న జేఎన్‌టీయూకే ఇన్‌చార్జి వీసీ రామకృష్ణారావు

**బాలాజీచెరువు:** అంబేడ్కర్ అందరికీ స్ఫూర్తి ప్రదాతని జేఎన్‌టీయూకే ఇన్‌చార్జి వీసీ ప్రొఫెసర్ ఎస్.రామకృష్ణారావు కొనియాడారు. జేఎన్‌టీయూకేలో శనివారం అంబేడ్కర్ జయంతి ఘనంగా నిర్వహించారు. గ్రంథాలయం ఆవరణలో ఉన్న అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ నాయకుల జీవిత చరిత్రల నుంచి మంచిని గ్రహించి జీవితంలో పైకి ఎదగాలని ఆకాంక్షించారు. రెక్టార్ పూర్ణానందం మాట్లాడుతూ జేఎన్‌టీయూకేలో నూతనంగా నిర్మించిన గ్రంథాలయానికి అంబేడ్కర్ పేరు పెట్టడం హర్షణీయమన్నారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ సుబ్బారావు, కళాశాల ప్రిన్సిపాల్ ప్రసాదరాజు, వైస్ ప్రిన్సిపాల్ బాలకృష్ణ, ఓఎస్‌డీ రమణ తదితరులు పాల్గొన్నారు.

సాక్షి తూర్పుగోదావరి Sun, 15 April 2018
epaper.sakshi.com//c/27889421